క్లుప్తంగా

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

బాలాజీచెరువు: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆదిత్య డిగ్రీ కళాశాల కార్యదర్శి ఎన్.సుగుణారెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో భాగంగా 63 మంది రక్తదానం చేసారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కరుణ, ఎన్ఎస్ఎస్ పీఓ తేజేశ్వరరావు, సురేఖ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లేపాక్షిలో థీమాటిక్ ఎగ్జిబిషన్



లేపాక్షి ఎగ్జిబిషన్‌లో వస్తువులను పరిశీలిస్తున్న సందర్శకులు

బోట్‌క్లబ్ (కాకినాడ): స్థానిక నాగమల్లితోట జంక్షన్ వద్ద ఉన్న లేపాక్షి ఎంపోరియంలో ఈ నెల 8న ప్రారంభమైన థీమాటిక్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన లభిస్తోందని ఎంపోరియం మేనేజర్ జి.మౌనిక తెలిపారు. ఎంపోరియంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 12 వరకూ ఎగ్జిబిషన్ కొనసాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తయారీదారులే నేరుగా వారు తయారు చేసిన హస్తకళా వస్తువులను ఈ ఎగ్జిబిషన్లో విక్రయిస్తున్నారన్నారు. కొండపల్లి బొమ్మలు, లెదర్ పప్పెట్రీ, లెదర్ ల్యాంప్ షేడ్స్, ఏటికొప్పాక, కళంకారీ శారీస్, రోజు వుడ్ బొమ్మలు, ఉడ్ కార్వింగ్ బొమ్మలు, పేపర్ మిషన్ డాల్స్, కార్పెట్లు, యోగా మేట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. హస్తకళా వస్తువులు, చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి కళాకారులకు చేయూతనివ్వాలని కోరారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు, పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ-1	8008293994
ఎంఈఓ-2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఓం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రెయినేజ్‌శాఖ ఏఈఈ	9963744219
ఆర్అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీఏ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579
వేళంగి వెటర్నరీ డాక్టర్	8332973558
అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్	9494671642
ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్	9704512131
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9492600313
కరప ఎస్ఐ	9440796557
తాళ్లరేవు ఎక్సైజు సీఐ	9440902407

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజనల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018



రమణయ్యపేటలో ప్రత్యేకాలంకరణలో శ్రీ, భూ సమేత వేంకటేశ్వరస్వామి



కొంగోడులో ప్రత్యేకాలంకరణలో శ్రీ, భూ సమేత వేంకటేశ్వరస్వామి



సర్పవరంలో ఉత్తర ద్వారం వద్ద దేవేరులతో భావనారాయణుని ఉత్సవ మూర్తులు



కరప విష్ణాలయంలో ఉత్తరద్వారం నుంచి వెళ్తున్న భక్తులు



భావనారాయణుని దర్శనానికి పోటెత్తిన భక్తులు

కనుల వైకుంఠం కమలాక్షు దర్శనం

- వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

బోట్‌క్లబ్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా నగరంలోని వైష్ణవాలయాలు శుక్రవారం గోవింద నామస్మరణతో మార్మోగాయి. ఆలయాల్లో ఉత్తర (వైకుంఠ) ద్వారాలు తెరుచుకోవడంతో వేలాదిమంది భక్తులు స్వామి దర్శనం కోసం పోటెత్తారు. స్వామివారికి పంచామృభిషేకం , సహస్రనామార్చన, ద్రవిడ ప్రబంధ పారాయణ జరిపారు. అనంతరం గ్రామోత్సవాలు నిర్వహించారు. తెల్లవారుజామున నుంచి ఆలయాల వద్ద భక్తులు దర్శనం కోసం క్యూ కట్టారు. గాంధీనగర్‌లోని వేంకటేశ్వర ఆలయంలో ఈఓ సీహెచ్ ఎస్.శ్రీనివాస్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము 5 గంటల నుంచి భక్తులు రెండు, మూడు కిలోమీటర్ల మేర దర్శనం కోసం క్యూ కట్టారు. ఉచిత దర్శనంతో పాటు రూ.10, రూ.30 దర్శనాలు ఏర్పాటు చేశారు. స్థానిక జగన్నాథపురంలోని వేంకటేశ్వర ఆలయంలో ఉచిత దర్శనంతో పాటు రూ.30, రూ.50 క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. ప్రతీ క్యూలైన్‌లో వందలాది మంది భక్తులు దర్శనం కోసం వేచిచూడాల్సి వచ్చింది. ఈఓ సత్యవాణి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్థానిక దేవాలయంవీధిలో వేణుగోపాలస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేక పల్లకిలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రాపర్తి రాజేశ్వరరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్థానిక జగన్నాథపురంలో విష్ణాలయంలో వేంకటేశ్వరస్వామి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈఓ లక్ష్మణరావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్థానిక మెయిన్‌రోడ్డులోని సీతారామస్వామి ఆలయంలో బేడా ఉత్సవం వైభవంగా నిర్వహించారు. స్థానిక వెంకట్‌నగర్‌లోని వేంకటేశ్వర ఆలయంలో భక్తులు దర్శనానికి గంటలు తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. స్థానిక రామారావుపేటలోని సౌమ్య ఎన్‌క్లేవ్‌లో మరకత మణికంఠపీఠంలో స్వామి వారు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. పీఠం వ్యవస్థాపకులు నందమూరి వీరవెంకట వినోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మెహర్‌నగర్ వేంకటేశ్వర ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. వీటితో పాటు నగరంలోని పలు వైష్ణవ ఆలయాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగాకుండా ఏర్పాట్లు చేశారు. భోగిగణపతి పీఠంలో పుష్పాలంకరణతో కలియుగ వైకుంఠ వేంకటేశ్వర స్వామి దివ్య రూపాన్ని రూపొందించారు. ఉదయం 6 నుంచి సాయంత్రం ఆరు గంటలకు వరకూ భగవద్గీత పారాయణ చేశారు. ఈ కార్యక్రమంలో పీఠం వ్యవస్థాపకులు దూసర్లపూడి రమణరాజు పాల్గొన్నారు.



జగన్నాథపురం విష్ణాలయంలో ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి



జగన్నాథపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో కిక్కిరిసిన భక్తులు

కాకినాడ రూరల్‌లో

కాకినాడ రూరల్: మండలంలో సర్పవరం రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి ఆలయంలో స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉత్తర రాజగోపురం నుంచి స్వామి వారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి కురసాల కన్నబాబు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సర్పవరం జంక్షన్‌లోని దేవదాయ శాఖ అధీనంలోని వెంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వార దర్శనాలకు భక్తులు పోటెత్తారు. రమణయ్యపేట ఆర్టీసీ కాలనీలోని ఐదు గుడుల సముదాయంలో తెల్లవారు జాము నుంచి భక్తులు దర్శనాలు చేసుకున్నారు, తిమ్మాపురం, పండూరు తదితర గ్రామాల్లో స్వామివార్ల దర్శనాలకు భక్తులు పోటేత్తారు.

కరపలో..

కరప: మండలంలోని విష్ణాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక విష్ణాలయంలో రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామికి, ఆదేప్రాంగణంలో ఉన్న వెంకటేశ్వరస్వామికి ప్రధాన అర్చకులు పెద్దింటి అనంతాచార్యులు, గోపాలకృష్ణ, సూర్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. ఉత్తర ద్వారం నుంచి స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. దేవదాయశాఖ ఈఓ కె.తిరుమల రవితేజ ఏర్పాట్లు చేశారు. యండమూరులోని సామ్రాజ్యలక్ష్మి, గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు. కొంగోడులో శ్రీ, భూ సమేత వేంకటేశ్వర ఆలయంలో, 13వ తేదీ భోగిరోజున గోదా కళ్యాణం నిర్వహిస్తున్నట్టు అర్చకులు తెలిపారు. పెనుగుదురు, జెడ్.భావారం, కూరాడ, చిన మామిడాడ తదితర గ్రామాల్లోని వేణుగోపాల స్వామి ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. అరట్లకట్ట అభయ కోదండ రామాలయంలో అర్చకులు రామాచార్యులు పూజాదికాలు నిర్వహించగా 8వ సప్తాహాన్ని ప్రారంభించారు.



యండమూరులో వేంకటేశ్వరుని నిజరూప దర్శనం

సమస్యలు పరిష్కరించాలి



ర్యాలీ చేస్తున్న సహకార సంఘ ఉద్యోగులు

బోట్‌క్లబ్(కాకినాడసిటీ): సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యవసాయ కో- ఆపరేటివ్ సొసైటీ యూనియన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉద్యోగులు స్థానిక డీసీసీబీ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు టి.వెంకటరామయ్య, ట్రెజరర్ పి.సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘాల్లో పనిచేస్తున్న సిబ్బంది అతి తక్కువ జీతాలతో పనిచేస్తున్నారని, డిమాండ్ల సాధనకు అనేక సార్లు ఉద్యమాలు చేసినా తమకు సరైన న్యాయం జరగలేదన్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, ఉద్యోగులకు వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, వేతన సవరణ లేకపోవడంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సహకార సంఘాలకు ఆదాయ పన్ను పూర్తిగా మినహాయించాలని, టీడీస్‌లో ఇబ్బందులు తొలగించాలన్నారు. సహకార రంగాన్ని ప్రైవేటు పరం చేయవద్దని, షేర్ ధనంపై డివిడెండ్ చెల్లించాలని, రైతులకు అన్ని రకాల రుణాలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం డీసీసీబీ సీఈఓ ఆర్‌వీ నరసింహారావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నాగమల్లితోట జంక్షన్ వరకూ సహకార సంఘ ఉద్యోగులు ధర్నా చేశారు. సంఘ నాయకులు కేవీ సత్యనారాయణ, ఎస్.నరసరాజు, జి.అప్పలరాజు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



గంగాభవాని (ఫైల్)

కరప: మండలం నడకుదురు గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు కరప పోలీసులు తెలిపారు. పోలీసులు కథనం మేరకు నడకుదురు గ్రామానికి చెందిన వివాహిత పాలాటి గంగాభవాని (49) ఈ నెల 9వ తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. నడకుదురు పరిసర ప్రాంతాల్లోను, బంధువులు, స్నేహితుల ఇళ్లలో గాలించినా ఆచూకీ తెలియరాలేదు. దీంతో ఆమె భర్త పరమేశ్వరరావు శుక్రవారం రాత్రి కరప పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఈమేరకు ఎస్సై టి.సునీత కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కళలను ప్రోత్సహించాలి

కొత్తపల్లి: గత వైభవం అపూర్వం. నాటి రోజుల్లో వేషాలు వేస్తే ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. ప్రస్తుతం ఈ కళకు ఆదరణ తగ్గిపోయింది. దీంతో తమ జీవనం దుర్భరంగా మారిందని పగటి వేషాలు వేసే కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి నేపథ్యంలో పలు గ్రామాల్లో వీరు సందడి చేస్తున్నారు. పెద్దాపురానికి చెందిన కళాకారులు మాట్లాడుతూ సుమరు 15 మంది బృందం సంక్రాంతి రోజుల్లో పగటి వేషాలు వేస్తూ, మిగిలిన రోజుల్లో బుర్రకథలు చెబుతామన్నారు. తమ కళకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని, ప్రభుత్వ పథకాలు అందజేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

మొదటి గురువు గణిత ఉపాధ్యాయుడే

బాలాజీచెరువు: ప్రతి విద్యార్థికీ మొదటి గురువు గణిత ఉపాధ్యాయుడే అని జేఎన్‌టీయూకే ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వి.రవీంద్రనాథ్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూకేలో శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏపీ మ్యాథ్ ఫోరం ఆధ్వర్యంలో గణిత వ్యూహాలపై ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే ప్రతిపనిలో గణితం భాగమై ఉందని, ప్రపంచంలో వివిధ విభాగాల్లో ఎన్ని కోర్సులు ఉన్నా గణితం లేకుండా ఏ కోర్సు ఉండదన్నారు. సైన్స్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్, కోర్సులలో గణితం కీలకపాత్ర పోషిస్తోందన్నారు. గణితాన్ని అప్లికేషన్స్ వైపు తీసుకెళ్తే చాలా అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. విద్యార్థుల్లో గణిత భయం పోగట్టడానికి ఏపీ మ్యాథ్స్ ఫోరం నిర్వహిస్తున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. కార్యక్రమంలో డీఈఓ పిల్లి రమేష్, సమగ్రశిక్ష సీఎంఓ చామంతి నాగేశ్వరరావు, డీవైఈవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాథ్

ఆదాయ మార్గాలపై శ్రద్ధ చూపండి

సామర్లకోట: మున్సిపల్ బడ్జెట్ సమావేశం వాడీ వేడిగా జరిగింది. శుక్రవారం చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర, ప్రత్యేక సమావేశాలు జరిగాయి. ప్రత్యేక సమావేశంలో గతంలో వాయిదా పడిన అంశాలను తిరిగి అజెండాలోకి తీసుకురావడంపై వివరణ ఇవ్వాలని సేపెని సురేష్ కోరారు. బడ్జెట్‌పై చర్చ సమయంలో మున్సిపల్ ఆదాయంపై అధికారులకు శ్రద్ధ చూపడం లేదని వైస్ చైర్మన్ ఉబా జాన్‌మోజెస్, నేతల హరిబాబు, పాగా సరేష్‌కుమార్, సేపెని సురేష్ ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రకటన బోర్డులు, అక్రమ కుళాయిలపై ఆదాయం వచ్చేలా చూడాలని కోరారు. కమిషనర్ కారుకు మున్సిపల్ వర్కర్‌ను డ్రైవర్‌గా తీసుకోవడం తగదని, ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నించారు. దీంతో కమిషనర్ బదులిస్తూ ఈ విషయం తనకు తెలియదని, వెంటనే మారుస్తామని చెప్పారు. సాధారణ నిధుల నుంచి చేసే ఖర్చులపై సీ బిల్లులు చూపడం లేదని సభ్యులు ధ్వజమెత్తారు. వెనుకకుపోయిన గడప గడపకు నిధులు మున్సిపాలిటీ పరిధిలో గడప గడపకు కార్యక్రమానికి వచ్చిన నిధులు రూ.30 లక్షలు వెనుకకు పోయాయనడం వింతగా ఉందని వైస్ చైర్మన్ మోజెస్, సభ్యులు నేతల హరిబాబు, చల్లపల్లి వెంకటసత్యనారయణ పాగా సురేష్‌కుమార్ ధ్వజమెత్తారు. శానిటరీ వర్కర్ల నియామకానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సభ్యులు సేపెని సురేష్, పిట్టా సత్యనారాయణలు సూచించారు.

పెద్ద పండగలో పిల్లల సందడి

- సంప్రదాయ వస్త్రధారణలో అదరగొట్టారు
- భావితరాలకు వారధుల్లా సంబరాలు
- విద్యాలయాల్లో భోగి మంటలు.. రంగవల్లులు.. పిండి వంటల తయారీ
- పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

బాలాజీచెరువు: నగర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన రంగవల్లుల పోటీలో పలువురు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలలో హరిదాసు హడావిడి, డూడూ బసవన్న చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలు పాఠశాల్లో విద్యార్థులు ప్రభలను అలంకరించి, భోగిమంటలు వేసి, రంగవల్లులు తీర్చిదిద్ది, పిండి వంటకాలు తయారు చేసి సంక్రాంతి పర్వదినాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపించారు. కొడిపందేలు, హరిదాసు, గంగిరెద్దులు, కొమ్మదాసరి తదితర వేషధారణలతో సంస్కృతిని గుర్తుచేశారు. భోగిమంటలు వేసి, సంప్రదాయబద్ద వేషధారణలతో భోగిమంటల్లో భోగి దండలు వేసి సంక్రాంతి పర్వదినాన్ని పాఠశాలల్లో కళ్లకు కట్టినట్లు ప్రతిబింబించారు. ఈ వేడుకల్లో మండల విద్యాశాఖాధికారులు, ఎస్ఎంసీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వివేకానంద పాఠశాలలో నిర్వహించిన వేడుకలల్లో చైర్మన్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్ సరోజిని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శైలుషా, అకడమిక్ డీన్ వికాస పాల్గొన్నారు. గీతం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ సుజ్ఞాన్, ప్రిన్సిపాల్ సురభి శారద, విద్యార్థులు పాల్గొన్నారు.



సంక్రాంతి వేడుకల్లో విద్యార్థుల సందడి



సోది చెబుతామమ్మ అంటూ గీతమ్ పాఠశాలలో సందడి చేసిన చిన్నారులు



వివేకానంద పాఠశాలలో నిర్వహిస్తున్న సంప్రదాయ కోడిపందేలు

ఎంఎస్ఎన్ చారిటీస్‌లో..

బోట్‌క్లబ్: పండగలు సంస్కృతికి, సాంప్రదాయానికి ప్రతీకలుగా నిలుస్తాయని ఎంఎస్ఎన్ చార్టీస్ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి అన్నారు. స్థానిక జగన్నాథపురంలోని ఎంఎస్ఎన్ చార్టీస్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. కళాశాల సిబ్బంది, ఉద్యోగులు సాంప్రదాయ వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మ పోటీల్లో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా ముగ్గులు వేశారు. సంక్రాంతి గొబ్బెలు, హరిదాసుతో వివిధ రకాలు చుక్కలు ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. కళాశాల విద్యార్థులు వేంకటేశ్వరస్వామి, శ్రీకృష్ణుడు వంటి దేవుళ్ల వేషధారణతో అలరించారు. కళాశాలల్లో ఏర్పాటు చేసిన బొమ్మలు కొలువు, ఎడ్లబళ్లు వంటివి ఆకట్టుకున్నాయి. అనంతరం భోగిమంటలు వేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

సురేష్ పబ్లిక్ స్కూల్‌లో..

బోట్‌క్లబ్: స్థానిక జగన్నాథపురం సురేష్ పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి శోభ ముందే వచ్చేసింది. స్కూల్ కరస్పాండెంట్ యర్రంశెట్టి సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థినులు వేసిన రంగవల్లులు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం భోగి మంటలను వెలిగించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గంగిరెద్దును తీసుకొచ్చి డూడూ బసవన్న ఆడించారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ బి.నిహారిక, వెంకటరమణ, కుసుమ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్రాంతి సరదాగా సాగాలి



సంక్రాంతి వేడుకల్లో కమాండెంట్ దీపికకు సోది చెబుతున్న విద్యార్థిని

థర్డ్ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ దీపిక

కాకినాడ రూరల్: ప్రతి ఒక్కరూ సంతోషంతో సరదాగా జరుపుకునేది సంక్రాంతి అని థర్డ్ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ ఎం.దీపిక చెప్పారు. స్థానిక ఏపీఎస్పీలో సంక్రాంతి సంబరాలను శుక్రవారం విద్యార్థులతో వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి ప్రాముఖ్యతతో పాటు రంగవల్లులు, వివిధ వేషధారణలతో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు తెలుగుజాతి గొప్పతనాన్ని తెలియజేశారు. భోగభాగ్యాలు ఇచ్చే భోగిమంట మొదలుకొని, పశువుల పండుగా చెప్పుకునే కనుమ వరకు ఈ మూడు రోజుల పండుగను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాండెంట్ ఎం.దీపిక పాల్గొని మాట్లాడారు. అడిషనల్ కమాండెంట్ ఎస్.దేవానందరావు, బిడబ్ల్యూఓ రవిశంకర్, ఆర్.అజయ్‌కుమార్, రాము, ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను తిలకించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.



భోగిమంటలు వెలిగిస్తున్న ఎంఎస్ఎన్ చార్టీస్ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి



ఆకట్టుకున్న ముగ్గులు



అలరించిన బొమ్మల కొలువు



దేవుళ్ల వేషధారణలో విద్యార్థులు



సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు